# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- గడ్డి తినదు, కుడితి తాగదు.. పాలు మాత్రం ఇస్తుంది?
  **- తాటిచెట్టు**
- పచ్చని పాముకు తెల్లని చారలు?
  **- పొట్లకాయ**
- తల లేదుకానీ గొడుగు ఉంది. పాము లేదుకానీ పుట్ట ఉంది?
  **- పుట్టగొడుగు**

## పెద్దల మాట



'నిజమైన బలం' అన్నది బలశాలి శారీరక శక్తిలో లేదు. అది మనశ్శక్తిలోనూ, ఆత్మజ్ఞానంలోనూ, మరణ భయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంటుంది.

**- మహాత్మా గాంధీ.**

## టంగ్ ట్విస్టర్స్



A big
black
bear sat
on a big
black
rug

## తేడాలు కనిపెట్టండి





**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 7 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

**మీకు** నస్రుద్దీన్ కతలు ఎర్కేగదా! గిదీ గాయిన ముచ్చటనే! ఒకపారి నస్రుద్దీన్ నడుసుకుంట యాడికో వోవట్టిండు. ఆయినెను సూశినోల్లందరు ఆగి.. ''అయ్యో! పాపం! అయ్యో.. ఎవలు వోయిండ్లు!'' అంట బాధ పడవట్టిండ్లు. నస్రుద్దీన్ గవ్వేం వట్టించుకోకుండా.. అందరికీ నవ్వుకుంట సలాం జేసుకుంట వోతున్నడు. ఒక చాయ దుకాండ్లకు వోయి గూసున్నడు. ఈనె వోయెటాళ్లకు ఆడ నస్రుద్దీన్ దోస్తుగాళ్లు కూసోని చాయ దాగుతాండ్లు. నస్రుద్దీన్‌ను సూడంగనే.. ''అయ్యో! బిస్మిల్లా! సచ్చిపేయింది ఎవలు?'' అంట అడిగిండ్లు. ''అరే! ఎవ్వలూ సచ్చిపోలే! సావుకు వోయెటప్పుడు ఏసుకొనే బట్టలు ఏసుకున్న.. గంతే! మల్ల ఎవలన్న సచ్చిపోతె.. టయిముకు బట్టలు దొర్కుతయో.. దొర్కయో అని ముందుగాల్నే ఏసుకున్న!'' అంట నవ్వుకుంట జెప్పిండు నస్రుద్దీన్. గా ముచ్చటిన్న దోస్తుగాళ్లు.. ''గిదేం కతరా నాయినా!'' అనుకున్నరు.

# కఫన్

... పత్తిపాక మోహన్

హిందీ కథ



## మీకు తెలుసా?



మానవ నిర్మిత అద్భుతాల్లో ఒకటైన చైనా గోడ గురించి అందరికీ తెలిసిందే! 'గ్రేట్ వాల్ ఆఫ్ చైనా'గా పిలిచే ఈ నిర్మాణం పొడవు.. దాదాపు 8,850 కిలోమీటర్లు. ఒకవేళ కాలి నడకతోనే ఈ గోడ మొత్తాన్నీ తిరిగేయాలని అనుకుంటే.. ఒక చివరినుంచి మరో చివరికి చేరుకోవడానికి తక్కువలో తక్కువగా ఏడాదిన్నర సమయం పడుతుందట.

## పూరించండి



p_ne_ppl_

**బొమ్మ ఆధారంగా ఖాళీలను పూరించండి.**

## పద్యం - జ్ఞానం

**పరనారీ సోదరుడై**
**పరధనముల కాసపడక! పరహితచారై**
**పరు లలిగిన తా నలగక**
**పరులెన్నగ బ్రతుకువాడు! ప్రాజ్ఞుఁడు వేమా!**

**తాత్పర్యం :** ఇతర స్త్రీలను సొంత అక్కాచెల్లెల్లుగా భావించేవారు, పరుల సొమ్ము కోసం ఆశపడనివారు, ఇతరులు తనపై కోపగించినా.. తాను మాత్రం కోపగించకుండా.. ఎప్పుడూ ఇతరుల చేత కీర్తిని పొందుతూ జీవనం సాగించేవాడే గొప్పవాడు.